వైఎస్సార్ సీపీ ఆవిర్భావం ఓ చరిత్ర

- వేర్వేరు ప్రాంతాల్లో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- నరసరావుపేట, వినుకొండలలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, బ్రహ్మనాయుడు
- వేర్వేరు ప్రాంతాల్లో ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- కేక్‌కట్ చేసి ఆనందించిన పార్టీ శ్రేణులు, అభిమానులు
- జగనన్న పథకాలతో ప్రతి ఇంటా ఆనందం



నరసరావుపేట ప్రకాష్‌నగర్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు



వినుకొండలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



చిలకలూరిపేట మాట్లాడుతున్న కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ ఆవిర్భావం ఓ చరిత్ర అని, మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పార్టీ 14వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు మంగళవారం ప్రకాష్‌నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల జయజయ ధ్వానాల మధ్య పార్టీ జెండా ఆవిష్కరించి కేకు కట్ చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆనాడు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రపంచంలో పవర్‌ఫుల్ లేడీగా పిలువబడే సోనియా గాంధీని ఎదిరించి, దీని ప్రభావంతో జైలుకు వెళ్లి 3648 కిలో మీటర్ల పాదయాత్ర చేసి 2019లో అధికారంలోకి వచ్చారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందనటం వాస్తవమన్నారు. సంక్షేమ పథకాలు, నాడునేడు, సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు, ఆర్బీకేలు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి, 17 మెడికల్ కళాశాల నిర్మాణం, నాలుగుపోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు, భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాలు ఒక మైలురాయి అన్నారు. ఆయన చేస్తున్న గొప్ప కార్యక్రమాలకు ప్రజలు మరోసారి ఆశీర్వదించి అవకాశం ఇస్తారన్నారు. వెలుగొండను పూర్తిచేయటం జరిగిందని, మిగతా పనులైన పోలవరం, విశాఖపట్టణం రాజధానిగా అభివృద్ధి, వరికెపుడిశెల పూర్తిచేయటం జరుగుతుందన్నారు. నరసరావుపేటను జిల్లా కేంద్రంగా చేశామని, జేఎన్‌టీయూ కళాశాల నిర్మాణం చేపట్టి పూర్తిచేశామని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేంద్రీయ విద్యాలయం, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. లింగంగుంట్ల భూముల సమస్య పరిష్కరించామన్నారు. ఆటోనగర్‌కు శంకుస్థాపన చేశామన్నారు. ఖచ్చితంగా తిరిగి అధికారంలోకి రావటం, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. పార్టీ శ్రేణులు అన్నీ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఇటీవల 15 లక్షల మందితో నిర్వహించిన సిద్ధం సభ ఓ చరిత్రని, విజయవంతమైందన్నారు. దీనికి తరలి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, స్వచ్ఛాంధ్ర, ముదిరాజు, మాదిగ, గిరిజన కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎస్.సుజాతాపాల్, ఇయం.స్వామి, కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు షేక్ ఖాదర్ బాష, మాగులూరి రమణారెడ్డి, దివ్వెల రామకృష్ణ, జి.గాబ్రియేలు, జి.మనోహరయాదవ్, జి.అచ్యుతరావు, ఎం.నరసింహారెడ్డి, కామిరెడ్డి నరసిరెడ్డి, హాలీవుడ్‌రఘు, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

జనం మెచ్చిన పార్టీ వైఎస్సార్ సీపీ

వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బొల్లా పార్టీ జెండాను ఎగురవేసి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే పరమావధిగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కుల,మతాలకు అతీతంగా పార్టీల రహితంగా అర్హులైన ప్రతిఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుడిగా జగన్‌మోహన్‌రెడ్డి పేరుప్రఖ్యాతలు పొందారన్నారు. పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా నియోజక వర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విషప్రచారాలు చేస్తున్నారని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా అభివృద్ధిని ఆపలేరన్నారు. రానున్న రోజుల్లో పార్టీ మరలా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్ యార్డు చైర్మన్‌లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ సీపీ



చిలకలూరిపేట పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నేతలు

చిలకలూరిపేట: ప్రజల కోసం... ప్రజా సంక్షేమం కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ సీపీ అని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ మహానేత రాజన్న ఆశయాలను కొనసాగించటమే లక్ష్యంగా తమ పార్టీ పనిచేస్తున్నదని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజల్లో ఎక్కడ ఆదరణ పెరుగుతుందో అనే అక్కసుతో అప్పట్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, టీడీపీతో కలసి జగనన్నను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. ఎన్నో కుట్రలకు పాల్పడ్డారని తెలిపారు. జగనన్నను, పార్టీని చిదిమేయాలని అప్పటి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నించారని, వారందరి ప్రయత్నాలను పటాపంచలు చేస్తూ జగనన్న ధైర్యంగా నిలబడ్డారని పేర్కొన్నారు. పార్టీని దినదినాభివృద్ధి చేస్తూ ఏకంగా పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలను గెలిపించుకొనే స్థాయికి తీసుకొచ్చారని వెల్లడించారు. ఇదంతా ప్రజలకు మేలు చేసేందుకే అని, ప్రజలకు కావాల్సిన సంక్షేమాన్ని అందించేందుకేనని.. జగనన్న తన పాలన ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చి అధికార వికేంద్రీకరణకు నాంది పలికారని చెప్పారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు, ఇంటింటికీ ప్రభుత్వ సేవలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ విధానం ద్వారా ప్రతి ఒక్కరికీ నగదు చేరే విధంగా పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ మంచి చేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా విజయభాస్కర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు ఏపీఎం సుభాని, గొంటు శ్రీనివాసరెడ్డి, వడితే కోట్యానాయక్, బేరింగ్ మౌలాలి, గుంజి వీరాంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

యడ్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0



జగనన్న సురక్ష 2.0 హెల్త్ క్యాంపెయిన్‌లో వైద్య చికిత్సలు చేస్తున్న డాక్టర్ ఎం ప్రభాకరరావు

యడ్లపాడు: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పలు ఆరోగ్య పథకాలను ప్రవేశపెట్టి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు యడ్లపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.ప్రభాకరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలోని సచివాలయం -2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపెయిన్‌లో స్పెషలిస్టు వైద్యులు ప్రిన్స్ అభిషేక్, అఖిల్, పీవీడీ శివరామ సుబ్బారావు పాల్గొని 371 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందుల్ని ఉచితంగా పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శశికళ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కంటిలో వచ్చే నీటి కాసులపట్ల అప్రమత్తత అవసరం

పల్నాడు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు ప్రపంచ నీటి కాసుల నివారణ వారోత్సవాలను యడ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యులు ప్రభాకరరావు చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కాసుల (గ్లకోమా) జబ్బును ముందస్తుగానే గుర్తిస్తే చూపు కోల్పోకుండా చూసుకోవచ్చని 40 ఏళ్లు పైబడిన వారు తరచుగా కంటి చత్వారపు అద్దాలు మార్చాల్సి రావడం, మసక వెలుతురులో వస్తువుల్ని గుర్తించడం ఆలస్యం కావడం, క్షేత్రదృష్టిని క్రమేణ కోల్పోవడం, కంటి ఎరుపు, నీరుకారుట, వాంతులు వంటివి గ్లకోమా వ్యాధి లక్షణాలు అన్నారు.

కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ఎస్ పున్నారావు, సూపర్‌వైజర్లు గంగానమ్మా, హెచ్‌ఈ శ్రీభానుమూర్తి సిబ్బంది పాల్గొని పలువురికి కంటి వైద్య పరీక్షల చేసి మందులు పంపిణీ చేశారు.

రూ.15 కోట్లతో పరగటిచర్లలో అభివృద్ధి

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్, పక్కన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: చిన్న గ్రామమైన పరగటిచర్ల గ్రామాన్ని రూ.15 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని పరగటిచర్ల గ్రామంలో సోమవారం రాత్రి ఆయన ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ పర్యటించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గ్రామంలో 250 మందికి ఇళ్ల పట్టాలను అందించామన్నారు. మొదటి విడతగా 200 మందికి పట్టాలు పంపిణీ చేయగా, రెండవ విడతలో 50 మందికి అందించామన్నారు. ఈ గ్రామంలో రూ.31 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రూ.2.5 కోట్ల రూపాయలతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధికి మారుపేరు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. నాణ్యమైన వనరులను కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటమే జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు తనకు కూడా ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన గ్రామస్తులను కోరారు. డాక్టర్ గోపిరెడ్డిని, తనను గెలిపించి రాష్ట్రంలో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరూ సహకరించాలన్నారు. గ్రామానికి వెళ్లిన నాయకులకు గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం పడాల సాంబశివారెడ్డి, గ్రామ సర్పంచ్ కామినేని ఆదెయ్య, కామినేని వెంకయ్య, పచ్చవ రవీంద్రబాబు, మానుకొండ వాసుదేవరెడ్డి, మందపాటి రమేష్, నరసింహారావు, వెంకట్రావు, రామకోటయ్య, సుబ్బారావు, బచ్చు వెంకట్రావు, యలమంద తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఫలితాలు సాధించాలి

- డిప్యూటీ విద్యాశాఖాధికారి కొల్లిపర వేణుగోపాలరావు
- ఐఎఫ్‌పి డిజిటల్ బోర్డులు ద్వారా తప్పనిసరిగా వినియోగించాలి

శావల్యాపురం: పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని నరసరావుపేట డివిజన్ డిప్యూటీ విద్యాశాఖాధికారి కొల్లిపర వేణుగోపాలరావు అన్నారు. మంగళవారం మండలంలోని వేల్పూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ నరసరావుపేట డివిజన్ పరిధిలో 69 ప్రభుత్వ పాఠశాలల్లో 16 వేల 319 మంది విద్యార్థులు పదోవ తరగతి పరీక్షలు రాయటానికి రంగం సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా 6 నుంచి 10 తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య పరంగా మరింత మెరుగుదలకు ప్రభుత్వం లక్షల విలువ చేయు ఆధునీకరణ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ బోర్డులు తరగతి వారీగా మంజూరు చేసిందని ప్రతి పాఠశాల్లోని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణలో ఐ.ఎఫ్.పి.ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించాలన్నారు.అలాగే 8,9 తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ద్వారా విద్యాబోధన చేయించాలని ప్రతి రోజు విద్యార్థులు ట్యాబ్‌లు పరిశీలన చేసి వారికి నాణ్యమైన విద్యను బోధించే బాధ్యత ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులపై ఉందన్నారు. టోఫెల్ విధానం ద్వారా ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషలో మాట్లాడేలా ఉపాధ్యాయులు నిరంతరం తమవంతు కృషి చేయాలన్నారు. బంగారుతల్లి పథకంలో భాగంగా కిషోరు బాలికలు రక్తహీనతకు గురికాకుండా బంగారు తల్లి ప్రోగ్రాస్ కార్డును పరిశీలించాలన్నారు. పదోవ తరగతి విద్యార్థులు ప్రీఫైనల్ మార్కులు ఆధారంగా గ్రేడులు వారిగా విభజించి నూరు శాతం ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అనంతరం పదోవ తరగతి విద్యార్థులు పురోగతి పరిశీలించటంతో ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు కాకుమాను రాజేష్, మరియదాసు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నరసరావుపేట రూరల్: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన ములకలూరు సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని బంధువుల ఇంట్లో కార్యక్రమంలో పాల్గొనేందుకు సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన ఐదుగురు ఆటోలో బయలుదేరారు. మండలంలోని ములకలూరు సమీపంలోని విజయలక్ష్మీ టౌన్ షిప్ సమీపంలో ఎదురుగా వచ్చిన మరో ఆటో వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బిరుగు వెంకాయమ్మ (60) అక్కడికక్కడే మృతిచెందింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

పమిడిపాడులో వివాహిత ఆత్మహత్య

నరసరావుపేట రూరల్: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పమిడిపాడులో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన షేక్ రేష్మ (35) మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ కలహాల నేపద్యంలోని ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

బీఎస్ఎఫ్ బలగాల కవాతు



నరసరావుపేట రూరల్: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని మండలంలోని లింగంగుంట్లలో మంగళవారం బీఎస్ఎఫ్ బలగాలు కవాతు నిర్వహించాయి. రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కవాతులో రెండు కంపెనీల బీఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ, సీఐలు మల్లిఖార్జునరావు, కృష్ణారెడ్డి, భాస్కర్ ఎస్ఐలు రోశయ్య, బాలకృష్ణ కవాతులో పాల్గొన్నారు. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అందరూ సహకరించాలని డీఎస్పీ వర్మ కోరారు.

ఇస్లాంపేటలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

హాజరై వడ్డించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, నాయకులు

నరసరావుపేట: రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు మంగళవారం రాత్రి ఇస్లాంపేట రెండోలైనులో రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్ దాదా ఇచ్చిన ఇఫ్తార్ విందును ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ముస్లిం సోదరులు విందు వడ్డించి వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ షేక్ సత్తార్, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ ఖాదర్‌బాష, వార్డు నాయకులు కరిముల్లా, నజీరుద్దీన్, హజరత్‌వలి, ఖాజా, బాజి పాల్గొన్నారు.

రంజాన్ మాసం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

నరసరావుపేట: రంజాన్ మాసం ఆరంభాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు మంగళవారం తెలిపారు. పరమ పవిత్రమైన ఈమాసం క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనను పెంపొందించి, ఆదర్శవంతమైన జీవితం దిశగా ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. రంజాన్‌మాసంలో ఖురాన్ పఠనం, ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, జకాత్, ఫిత్రా వంటి ధార్మిక కార్యక్రమాలతో ఆధ్యాత్మికత, జీవిత పరమార్థం అవగాహనలోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

పదో తరగతి పరీక్షల్లో సత్తాచాటాలి

చిరుమామిళ్ళ హైస్కూలులో విద్యాదాత నడికట్టు రామిరెడ్డి




చిరుమామిళ్ళలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న నడికట్టు రామిరెడ్డి

నాదెండ్ల: ఏ ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో తాను విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నానని విద్యాదాత, గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి చెప్పారు. చిరుమామిళ్లలోని నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునేందుకు విద్యార్థులు పోటీతత్వంతో చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు గుర్తింపు వచ్చేలా చదవాలన్నారు. మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ట్రిపుల్‌ఐటీలో సీట్లు పొందే అవకాశం ఉందన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తాను ఆర్థిక సాయాన్ని అందిస్తానని హామీనిచ్చారు. 62 మంది పరీక్షలకు హాజరౌతున్నారన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్ఎం మల్లవరపు సుందరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

నాదెండ్ల: చిరుమామిళ్ళ ఏపీ మోడల్ పాఠశాలలో పదో తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు నడికట్టు రామిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి మంగళవారం అందించారు. గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్, విద్యాదాత నడికట్టు రామిరెడ్డి 65 మంది విద్యార్థులకు తన స్వంత ఖర్చుతో వీటిని సమకూర్చారు. ప్రిన్సిపల్ ఝాన్సీవాణి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుంచి పరీక్షలు ప్రారంభంకానున్నాయని, విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. పోటీతత్వంతో చదివి ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు, గ్రామానికి పేరుతేవాలని ఆకాంక్షించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ పాఠశాలలోనే ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రభుత్వ సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయలో మట్టి నమూనాల లేబరేటరి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ఐ మురళి

చిలకలూరిపేటటౌన్: మండలంలోని మద్దిరాల గ్రామం జవహర్ నవోదయ విద్యాలయలో అగ్రికల్చరల్ టెక్నాలజీ అండ్‌మేనేజ్‌మెంట్ ఏజన్సీ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా 40 మంది విద్యార్థులను ఎన్నుకొని వారికి విద్యాలయలో ఏర్పాటు చేసిన సాయిల్ టెస్టింగ్ లాబరేటరిలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఏవో వరలక్ష్మి చెప్పారు. శిక్షణలో భాగంగా యడవల్లి, పోతవరం, మద్దిరాల గ్రామాల్లోని 40 మంది రైతులను ఎంపిక చేసి వారికి మట్టి నమూనాలో దిగుబడి, నాణ్యతను పెంచే విధంగా వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ మురళి, ఏటీఎంఏ పీడీ రామాంజనేయులు, జిల్లా వనరుల కేంద్రం కోఆర్డినేటర్ శివకుమారి, మండల వ్యవసాధికారి పి శ్రీలత, గ్రామ వ్యవసాయ సహాయకులు జీపీ శ్రీనివాసరావు, నవోదయ ప్రిన్సిపాల్ ఎన్ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ చేయూత సంబరాలు



వినుకొండ(నూజెండ్ల): ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని జాషువా కళా ప్రాంగణంలో వైఎస్సార్ చేయూత 4వ విడత సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో మహిళల కష్టాలను ప్రత్యక్షంగా గమనించి వారి ఆర్థికాభివృద్ధి కోసం వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఈ సాయాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, వార్డు కౌన్సిలర్లు షేక్ షకీలా దస్తగిరి, బాషా, మేనేజర్ శ్రీనివాసరావు, డీఈ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించాలి



నరసరావుపేట రూరల్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరు అనుసరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామ సచివాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆకస్మిక తనిఖీ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిర్వహణపై తీసుకోవల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. సచివాలయం ద్వారా అందుతున్న సేవలపై ప్రశ్నించారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ కె.వి.ఎస్.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు.

ఆర్బీకేల ద్వారా కందులు కొనుగోలు

శావల్యాపురం: రైతుభరోసా కేంద్రాల్లో కందుల కొనుగోళ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పల్లపోతుల ప్రవీణ్ కోరారు. మంగళవారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో ఏవో మాట్లాడుతూ నాఫెడ్ ద్వారా రైతులు దళారుల నుంచి మోసపోకుండా ఉండటానికి ప్రభుత్వ మద్దతు ధర మేరకు పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 43 మెట్రిక్ టన్నులు కందులు రైతుల నుంచి కొనుగోలు చేశామని, రోజుల వ్యవధిలో రైతు బ్యాంకు ఖాతాలో నగదు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. రైతుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బోయపాలెం ఆలయంలో పదహారు రోజుల పండుగ



యడ్లపాడు: మండలంలోని బోయపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గతనెల 26వ తేదీన ఆలయం ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం 16 రోజుల పండును పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా పూజల్లో వంకాయలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారాజు, కవిత దంపతులు ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం సర్పంచ్ దంపతులుతో పాటు బత్తుల చిన వేరయ్య, తీగలపాటి గోపి, బింజు నాగేశ్వరరావు, రావికింద వెంకటేశ్వర రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీ శ్మశాన వాటిక అభివృద్ధి

శావల్యాపురం: మండలంలోని గుంటుపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో శ్మశాన వాటిక అభివృద్ధి పనులు చేస్తున్నట్లు గ్రామవాసీ మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో కాలనీవాసులు అభీష్టం మేరకు ప్రస్తుతానికి శ్మశాన వాటికలో మట్టి తొలకం పనులు అనంతరం డోజరు సహాయంతో చదును చేసి శ్మశాన వాటిక వెళ్లటానికి అనుకూలంగా ఉండేలా రహదారి మార్గంలో సిమెంటు పైపులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు అయ్యే ఖర్చులన్నీ తన సొంత నిధులు ద్వారా వెచ్చిస్తున్నామన్నారు.